
కురవి: వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా ఎమ్మెల్సీ సత్యవతి పుట్టినరోజు వేడుకలు

దంతాలపల్లి : లక్ష్మీపురంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కురవి/ దంతాలపల్లి/ బయ్యారం, నవంబర్ 1: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి, ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేసి, కేక్ కట్‌చేశారు. వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్సీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు నరహరి గౌడ్, బాదె నాగయ్య, అల్లూరి కిశోర్‌వర్మ, గుండెబోయిన సూరయ్య, నెర్రూ నాయక్, బోడ శ్రీను, కల్లెపు శ్రీను, జీవన్, భద్రునాయక్, కిషన్, వినోద్, సతీశ్, ప్రశాంత్, నర్సయ్య, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరికుంట్ల సత్యనారాయణ, బొమ్మకంటి వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు. బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఆంగోత్ శ్రీకాంత్‌నాయక్ మాట్లాడుతూ.. మంత్రిగా మహిళల అభివృద్ధి కోసం సత్యవతి రాథోడ్ ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండమీద సంపత్, పోతుగంటి గణేశ్, కేసు సందీప్, సతీశ్, యాకయ్య, సంపత్, లెనిన్, ప్ర శాంత్ పాల్గొన్నారు. దంతాలపల్లి మండలంలోని లక్ష్మీపురంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరిపా రు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాము గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు యాకన్నగౌడ్, అది మల్లయ్య, రమేశ్, వీరన్న, ఉమేశ్, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

బయ్యారం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబాలకు రెడ్యానాయక్ పరామర్శ

మరిపెడ: ఎల్లంపేటలో ఐలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

కురవి/నర్సింహులపేట/మరిపెడ, నవంబర్ 1: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కానుగంటి రాజు (49) అనారోగ్యంతో మృతిచెందగా, అతడి మృతదేహంపై శుక్రవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెడ్యా వెంట బీఆర్ఎస్ నాయకులు నూతక్కి నర్సింహారావు, బాదె నాగయ్య, కిన్నెర మల్ల య్య, ఇరుగు వెంకన్న, వేమిశెట్టి శ్రీను, వినోద్, రఘు, సంతోష్, ప్రశాంత్, పండు, సంపత్ ఉన్నారు. అదేవిధంగా అ య్యగారిపల్లిలో ఇటీవల మృతిచెందిన గొల్లమూడి గోవిందమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి, అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, నర్సింహులపేట మండలంలోని వంతడపల గ్రామానికి చెందిన ఎలిశాల చంద్రయ్య (68) మృతి చెందగా, అతడి కుటుంబా న్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు కుంభం సువీర్‌రెడ్డి, బాలు, సర్వర్‌పాషా, భద్రునాయక్, వెంకటేశ్వర్లు, కిషన్‌రావు, రామచంద్రారెడ్డి, ఉపేందర్, శ్రీ ను, ఉప్పలయ్య, వెంకటేశ్ ఉన్నారు. మరిపెడ మండలంలోని ఎల్లంపేటకు చెందిన బండారు ఐలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా, విషయం తెలుసుకున్న రెడ్యానాయక్ ఐలమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మా జీ ఎంపీటీసీ రఘు, నాయకులు ఆయూబ్‌పాషా, పుల్లయ్య, సాయిబాబా, అశోక్, ఉపేందర్, కమలాకర్, లక్ష్యయ్య, వీరన్న ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఎస్పీ

గార్ల, నవంబర్ 1: పోలీస్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎన్ తిరుపతిరావు హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయొద్దని, వెంటనే స్పందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు భంగం కలుగకుండా గ్రామాల్లో రాత్రి పూట గస్తీ పెంచాలన్నారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. ఆయన వెంట గార్ల– బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్, ఏఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల ఆరోగ్య రక్షణ ఎంతో ముఖ్యం

తొర్రూరు, నవంబర్ 1: ఆర్టీసీ కార్మికుల ఆరోగ్యరక్షణ ఎంతో ముఖ్యమని తొర్రూరు డిపో మేనేజర్ వీ పద్మావతి అన్నారు. శుక్రవారం తొర్రూరు డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిరక్షణ కోసం 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ స్పాస్' ప్రోగ్రాంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. తొర్రూరు డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో వచ్చి వివిధ రకాల టెస్టులు చేయించుకొని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఏఎంఎఫ్ సమద్, ఎస్‌టీఐ రజిత, ఎల్ హెచ్ గోపాలరెడ్డి, హెల్త్ వలంటీర్లు సతీశ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ఇనుగుర్తి, నవంబర్ 1: వానకాలం వరి పంట కోతలు ప్రారంభమైనా నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. వరికి మద్దతు ధరపై బోనస్ కాకుండా మార్కెట్ ధరపై రైతులకు కింట్వాకు రూ.500 బోనస్ అందించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గూడూరు: కోలలు తిప్పుతున్న యువకులు

దంతాలపల్లి: కాకరపుల్లలు కాలుస్తున్న చిన్నారులు

డోర్నకల్: లక్ష్మీదేవి పూజ చేస్తున్న కౌన్సిలర్ సురేందర్‌జైన్ దంపతులు

అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

మహబూబాబాద్ రూరల్: బాలసదన్‌లో అనాథ పిల్లలకు పండ్లు, దుస్తులు అందిస్తున్న ఎస్సై దీపికారెడ్డి

- పటాకులు కాల్చి సందడి చేసిన చిన్నారులు, పెద్దలు
- పట్టణ, గ్రామ ప్రధాన కూడళ్లలో నరకాసురుడి ప్రతిమల దహనం
- కేదారేశ్వరి వ్రతాలు, లక్ష్మీదేవికి పూజలు చేసిన భక్తులు

మహబూబాబాద్ రూరల్/ కేసముద్రం/ డోర్నకల్/ నెల్లికుదురు/నర్సింహులపేట/ గూడూరు/గంగారం/ దంతాలపల్లి/తొర్రూరు/ పెద్దవంగర/ చిన్నగూడూరు, నవంబర్ 1: దీపావళి సంబురాలు జిల్లాలో అంబరాన్నంటాయి. ప్రజలు రెండు రోజుల పాటు ఆనందోత్సహాల మధ్య కుటుంబ సమేతంగా ఆనందగా జరుపుకొన్నారు. పిండి వంటలు, స్వీట్లు చేసుకుని పంచుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. బంధుమిత్రులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు. ఇండ్లలో భక్తులు కేదారేశ్వరి వ్రతాలు, లక్ష్మీదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ ఇంటి ముంగిట్లో దీపాలు వెలిగించారు. పట్టణాలు, గ్రామాల్లో కమిటీ సభ్యులు నరకాసురుడి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నరకాసుర వద కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు టపాకులు పేల్చి సందడి చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని అనాథ పిల్లల బాలసదన్‌లో జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ, పోలీసుల ఆధ్వర్యంలో దీపావళి సంబురాలు నిర్వహించారు. కురవి ఎస్సై గంధ్రాతి సతీశ్, రూరల్ ఎస్సై దీపికారెడ్డి పిల్లలకు స్వీట్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని ముంగిమడుగులో ముత్యాలమ జాతర నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి పూజలు చేసి, విగ్రహాలను ఉరేగించారు.

గూడూరు: నరకాసురుడి ప్రతిమను దహనం చేస్తున్న నిర్వాహకులు

నేడు బీసీ కమిషన్ పర్యటన

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1: వెనుకబడిన తరగతుల అభివృద్ధి సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ జిల్లా కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ కమిషన్ బృందంతో సమావేశం ఉంటుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహాస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి గల వారు తమ అభిప్రాయాలను రాత పూర్వకంగా కమిటీ బృందానికి అందించవచ్చన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

డోర్నకల్, నవంబర్ 1: వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన దుబ్బతండాలో గురువారం జరిగింది. ఎస్సై ఉమ కథనం ప్రకారం.. దుబ్బతండాకు చెందిన నునావత్ వినోద్‌పై అదే తండాకు చెందిన బాదావత్ సురేశ్ పాత కక్ష్యలతో గురువారం సాయంత్రం కత్తితో దాడి చేశాడు. దీంతో వినోద్ మొఖంపై తీవ్ర గాయాలు కాగా, ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వినోద్ భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతుల పంటలకు బోనస్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సవ్ టోప్పోకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పంటలకు ప్రతి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిందని, వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. జిల్లాలో త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పైండ్ల యాకయ్య, రాములు, పాపారావు, ఎల్లన్న పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

కేసముద్రం, నవంబర్ 1: ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, వుషు క్రీడాపోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నేడు ప్రారంభించనున్నట్లు పాఠశాల హెచ్ఎం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అండర్ 17, 19 విభాగాల్లో బాలబాలికల జట్లు పాల్గొంటాయన్నారు. శనివారం సాయంత్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ హాజరవుతారని పేర్కొన్నారు.

11 వరకు పారా మెడికల్ కళాశాలలో ప్రవేశాలు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1: తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డ్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 11 వరకు పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తుతోపాటు అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జత చేయాలని, మరింత సమాచారం కోసం మెడికల్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

4న జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1: జిల్లా ఉపాధి కార్యాలయంలో నిరుద్యోగుల కోసం ఈనెల 4న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రజిత ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం బీటెక్ పాసై 20–35 సంవత్సరాల మధ్య వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

తొర్రూరు, నవంబర్ 1: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని ఎంఈవో మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి పోటీల గోడపత్రికను జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం జిల్లా లక్ష్మీనారాయణ, జిల్లా సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణితో కలిసి ఆవిష్కరించారు. 8, 9, 10తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష ఉంటుందని, పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో 21న, జిల్లా స్థాయిలో 28, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తండా ప్రభాకర్, కోటగిరి కుమార్‌గౌడ్, వెంకన్న, పులి ముత్తులింగం, పెరుమాళ్ల రమేశ్, కుమారస్వామి బ్రహ్మానందరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, లింగమూర్తి, రమేశ్, సమత, జ్యోతి, రేణుకా దేవి, కవిరాజ్, ఎల్లగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్

మహబూబాబాద్ రూరల్/దంతాలపల్లి, నవంబర్ 1: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఏక్తా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. అనంతర డీఎం శివప్రసాద్ కండక్టర్లు, డ్రైవర్లతో వల్లబాయ్ పటేల్ గొప్పతనాన్ని వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో శుక్రవారం వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సై రాజు ఆధ్వర్యంలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తాపీమేస్త్రీ ముత్తయ్యకు సన్మానం

తాపీమేస్త్రీలను సన్మానిస్తున్న సభ్యులు

కేసముద్రం, నవంబర్ 1: కేసముద్రం విలేజ్‌కి చెందిన తాపీ మేస్త్రీ గుండు ముత్తయ్యకు వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా శుక్రవారం మండల కేం ద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్‌లో మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. సీనియర్ తాపీమేస్త్రీలు గుండు రామయ్య, కొలిపాక దూడయ్య, పాశికంటి కొమురయ్యను సన్మానించారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షుడు పోలేపల్లి చెన్నారెడ్డి, తాపీమేస్త్రీ సంఘం అధ్యక్షుడు మేకల వెంకన్న, ఉపాధ్యక్షుడు జమాండ్ల వెంకటస్వామి, కార్యదర్శి ఎస్‌కే పాషా, జీ శ్రీను, ఎం ప్రకాశ్, సీ అశోక్, జీ లక్ష్మణ్, జీ ఉప్పలయ్య, వీ ఏలియా పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : డీఏవో

రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

పెద్దవంగర, నవంబర్1: వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఎరువుల షాపుల యజమానులు నిబంధనలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల అన్నారు. శుక్రవారం పోచంపల్లి, అవుతాపురం, పెద్దవంగర గ్రామాల్లోని పంటలను ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, నిల్వ, స్టాక్ వివరాలను పరిశీలించి మాట్లాడారు. షాపుల తనిఖీ విషయాన్ని తెలుసుకున్న కొందరు షాపులను మూసివేశారు. దీంతో అధికారులు సైతం షాపులను మొక్కుబడిగానే తనిఖీలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. దీనిపై డీఏవోను వివరణ కోరగా.. తాము 5 షాపులను మాత్రమే తనిఖీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏవో స్వామి పాల్గొన్నారు.

'ఈ-పాస్ మిషన్' ద్వారా ఎరువులు విక్రయించాలి

కేసముద్రం, నవంబర్ 1: ఎరువుల బస్తాలను డీలర్లు ఈ–పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పీఏసీఎస్ గోదాములను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, గోదాములో నిల్వలను పరిశీలించారు. రైతులు తప్పకుండా ఆధార్‌కార్డు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం కోరుకొండపల్లిలో పంటలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రూ.500 బోనస్ పొందాలని సూచించారు. ఏవో వెంకన్న, సొసైటీ సీఈవో వెంకటాచలం ఉన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఎస్సై

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై కుశకుమార్

కొత్తగూడ, నవంబర్ 1: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్సై కుశకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్‌ను ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్‌కు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అలాంటి వారు కనబడితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1908కు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, ఐకేపీ సిబ్బంది, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ సోల్జర్ డాక్టర్ పులుసం సాంబయ్య ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ, జీజీసీ ప్రిన్సిపాల్ వెంకన్న, అధ్యాపకులు కొర్ర పడతయ్య, జోగ సంపత్, ఐకేపీ పీఎం శ్రీనివాస్, వీరస్వామి, సాంబయ్య, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

'సర్వే'ను సమర్థవంతంగా నిర్వహించాలి

మరిపెడ, నవంబర్ 1:ఇంటింటా సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సవ్ టోప్పో అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 4, 6 వార్డుల్లో చేపట్టిన సమ గ్ర సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి వార్డు లో హౌస్‌హోల్డర్‌ను గుర్తించి పూర్తి సమాచారం సేకరించాలన్నారు. అనంతరం సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు.

కందికొండ జాతర పనుల పరిశీలన

కురవి: ఈనెల 15న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని కందికొండలో పర్వతంపై నిర్వహించనున్న లక్ష్మీనర్సింహాస్వామి కళ్యాణ, జాతర పనులను శుక్రవారం అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, శారద, అధికారులు ఉన్నారు.

బజ్జూరి ఉమకు మాజీ ఎంపీ పరామర్శ

ఉమను పరామర్శిస్తున్న కవిత

కురవి, నవంబర్ 1: మండలంలోని అయ్యగారిపల్లికి చెందిన మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ బజ్జూరి ఉమకు హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత శుక్రవారం ఉమను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని, ధైర్యం చెప్పారు.

రైలులో బ్యాగ్ చోరీ

ఇనుగుర్తి, నవంబర్ 1: రైలులో గుర్తు తెలియని వ్యక్తులు తన బ్యాగును చోరీ చేశారని బాధితుడు ఇస్లావత్ ప్రవీణ్ తెలిపాడు. ఇనుగుర్తి మండలం పాతతండా గ్రామపంచాయతీకి చెందిన ప్రవీణ్‌కు మధ్యప్రదేశ్ తపాలాశాఖలో బీపీఎం ఉద్యోగం రాగా, అక్టోబర్ 31 సోదరుడు గణేశ్‌తో కలిసి వరంగల్ రైల్వే స్టేషన్‌లో గ్రాండ్ ట్రంక్ (12615)ఎక్స్‌ప్రెస్‌లో మధ్యప్రదేశ్‌లోని మోరేనాకు బయల్దేరాడు. మంచిర్యాల స్టేషన్‌లో తన బ్యాగు కనిపించక పోవడంతో వెంటనే 139నంబర్‌కు ఫోన్ చేసి, అనంతరం జీఆర్‌పీ ఎస్సైకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బ్యాగులో టెన్త్, ఇంటర్ మెమోలు, స్టడీ, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్, పాన్‌కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులతో పాటు రూ.3వేలు ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. నలుపు రంగు కాలేజీ బ్యాగ్, ఎవరికైనా కనిపిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో, 99893 47148 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరాడు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీ వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభ వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో గౌని ఐలయ్య, హలావత్ లింగన్న, పాపయ్య, కోటేశ్, కవిత, భిన్నమ్మ, యాకయ్య, రజిత, ఉప్పలయ్య, వేణు, ముత్తయ్య, నాగరాజు, విజయ్ పాల్గొన్నారు.

తొర్రూరు ఆర్డీవోను కలిసి తహసీల్దార్

నెల్లికుదురు, నవంబర్ 1: తొర్రూరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన జీ గణేశ్‌ను శుక్రవారం నెల్లికుదురు తహసీల్దార్ కే రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బదిలీల్లో భాగంగా తొర్రూరుకు వచ్చినట్లు తెలిపారు.

12 అయినా పత్తాలేరు..!

అధికారులు, సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

నర్సింహులపేట, నవంబర్ 1: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, కిందిస్థాయి సిబ్బంది శుక్రవారం 12:50 గంటల వరకు రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్లిపోయారు. కార్యాలయంలో ఎంపీవో యాకయ్య, ఈజీఎస్, కంప్యూటర్ ఆపరేటర్లు తప్ప అధికారులు ఎవరూ లేకపోవడంపై మండి పడుతున్నారు. కొన్ని రోజులుగా అధికారులు సమయపాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇద్దరు టీచర్లకు మెమోలు

నర్సింహులపేట, నవంబర్ 1: మండలంలోని బక్కతండాలో సమయపాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసినట్లు ఎంఈవో రామ్మోహన్‌రావు శుక్రవారం తెలిపారు. అక్టోబర్ 28న 9:25 గంటల వరకు ఇద్దరు టీచర్లు లేకపోవడంతో ఎంఈవో ప్రార్థన చేయించారు. దీంతో ఆ టీచర్లకు మెమోలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార